క్లుప్తంగా

బాధిత కుటుంబానికి సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కామవరపుకోట : కామవరపుకోట వై కాలనీలో ఉండే కొప్పుశెట్టి సత్యవతికి చెందిన తాటాకిల్లు శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న గృహోపకరణాలతోపాటు సామాగ్రి పూర్తిగా దగ్ధం కావడంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబానికి స్థానిక సొసైటీ చైర్‌పర్సన్ సాయిని కనకరాజు రూ.5 వేలు ఆర్థిక సహాయంతోపాటు 25 కేజీల బియ్యం, గ్యాస్ పొయ్యి, గ్యాస్ బండ అందజేశారు. కామవరపుకోట సోషల్ వర్కర్స్ టీం తరపున తక్షణ సహాయం కింద బియ్యం, కూరగాయలు, సరుకులు, చీరలు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మహమ్మద్ కన్నా, పోలిమెట్ల ప్రశాంత్, గంటా భాస్కరరావు, కొవ్వూరు భాగ్యరాజ్, గరగా నరసింహారావు, సుబ్బు, సోషల్ వర్కర్స్ వీరమల్ల మధు, షేక్ ఇబ్రహీం, నిజపరపు దుర్గాప్రసాద్, మునునూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారి కుంగడంతో.. ఆటో బోల్తా


రహదారి కుంగిపోవడంతో బోల్తా పడిన ఆటో

జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం బుట్టాయగూడెం రోడ్డు గాంధీబొమ్మ సెంటరులో డ్రెయినేజీపై రహదారి కుంగిపోవడంతో ఆటో బోల్తా పడింది. శనివారం ఆటో బోల్తా పడటంతో ఆటోలో ఉన్న ఎలక్ట్రానిక్ గూడ్స్ పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఒక్కసారిగా కుంగిపోవడంతో అటుగా వెళ్తున్న ఆటో పడిపోయింది. స్థానికుల సహకారంతో క్రేయిన్‌తో వాహనాన్ని బయటకు తీశారు. ప్రాణాపాయం ఏమి జరగలేదని స్థానికులు చెబుతున్నారు.

దళిత వాడలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించాలి


రిస్ట్ బ్యాండ్‌లు తొడిగి నినాదాలు చేస్తున్న దృశ్యం

చింతలపూడి : వెయ్యి మంది జనాభా కలిగిన దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించాలని ఎయిమ్ రాష్ట్ర కన్వీనర్ మాదిరి రాంబాబు విజ్ఞప్తి చేశారు. చింతలపూడి పట్టణం ఎయిమ్ వ్యవస్థాపకులు పీవీ సునీల్ కుమార్ గృహం వద్ద శనివారం దళిత పంచాయతీల సాధన రిస్ట్ బ్యాండ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి దళిత గ్రామానికి ఎయిమ్ నాయకులు వెళ్లి ప్రత్యేక పంచాయతీల ఆవశ్యకతను వివరించాలని చెప్పారు. దళిత వాడల అభివృద్ధి దళితుల చేతుల్లోనే ఉందని అన్నారు. గ్రామస్తులు కలిసి రోడ్లు, డ్రెయిన్లు ఇతర అభివృద్ధి పనులను చేసుకోవాలంటే ప్రత్యేక దళిత పంచాయతీల ఆవశ్యకత ఉందన్నారు. ఏలూరు ఇన్‌చార్జ్ పోడేటి రాంబాబు, సైనిక్ కన్వీనర్ విల్సన్, ఎయిమ్ నాయకులు పాతాళ గంగరాజు, రాజేంద్ర కుమార్, ఆనంద్, వాసు, కె.బుచ్చిబాబు, గొంది రాజు పాల్గొన్నారు.

నేడు జేఎన్‌టీయూ క్రికెట్ ఫైనల్ పోటీలు

దెందులూరు : వేగవరం హేలాపురి ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న జేఎన్‌టీయూ సౌత్ జోన్ సెమీ ఫైనల్ క్రికెట్ సంగ్రామంలో శనివారం జరిగిన పోటీల్లో సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఫైనల్‌కు చేరింది. ఆదివారం జరిగే ఫైనల్ పోటీలో సీఆర్‌రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, ఐడియల్ ఇంజనీరింగ్ కళాశాల తలపడుతున్నాయి. తొలుత గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, ఏఓ టీఎస్ కరుణానిధి, రెండు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆల్ ది బెస్ట్ చెప్పారు.


జంగారెడ్డిగూడెంలో ఓ ఇంటికి స్టిక్కర్లను అతికిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు


నరసన్నపాలెంలో డోర్ స్టిక్కర్‌లు అందజేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి, పార్టీ శ్రేణులు


దాచారంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్ సీపీ శ్రేణులు


జంగారెడ్డిగూడెంలో ఓ ఇంటికి స్టిక్కర్‌ను అతికిస్తున్న ఐసీడీఎస్ రీజనల్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాల పద్మ

వై నాట్ 175 లక్ష్యంతో.. ముందుకు

బుట్టాయగూడెం : జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం కోసం గ్రామాల్లో పర్యటిస్తుంటే ప్రతి ఇంటా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని మారుమూల గ్రామమైన నిమ్మలగూడెంలో శనివారం సాయంత్రం జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమాలను, టీడీపీ ప్రభుత్వంలో వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా సెల్‌ఫోన్‌లకు, ఆయా ఇంట్లో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌లను అంటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఒక చారిత్రకమైన కార్యక్రమం అని అన్నారు. ఏప్రిల్ 7 నుంచి 20వ తేదీ వరకూ మళ్లీ ప్రజల్లోనే ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. దేశంలోనే ఎన్నడూలేని విధంగా ఏపీలో పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తూ సీఎం వైఎస్ జగన్ రోల్‌మోడల్‌గా నిలిచారని అన్నారు. ప్రస్తుత కార్యక్రమాల ద్వారా వై నాట్ 175 లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలకు ప్రజలు తగు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, జెడ్పీటీసీ మొడియం రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్‌లు బన్నే బుచ్చిరాజు, మాల్చి వెంకన్నబాబు, ఎంపీటీసీ మొడియం వెంకమ్మ, నవలం కోటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు షేక్ సయ్యద్ బాజీ, నాయకులు సింహాచలం, దినేష్, తటవర్తి రామకృష్ణ, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో మా నమ్మకం నువ్వే జగన్

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి) : జీలుగుమిల్లి మండలంలోని రాచన్నగూడెం, పాలచర్ల, రాజవరం, జీలుగుమిల్లి సచివాలయాల పరిధిలో శనివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. జేసీఎస్ కన్వీనర్‌లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఇంటింటికీ తిరిగి జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌లను అంటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోదా శ్రీనివాసరెడ్డి, చందా ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ వనమా రామకృష్ణ, సర్పంచ్ సున్నం వరలక్ష్మి, సోయం కాంతమ్మ, బొంతు రవితేజ, కొప్పుల సత్యనారాయణ, చిట్టిబొమ్మ శ్రీను, వీరంకి వెంకటేశ్వరరావు, చక్రి, రాము, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు నిదర్శనం

లింగపాలెం : సీఎం వైస్ జగన్‌మోహనరెడ్డి అధికారం చేపట్టిన అనంతరం వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోలోని ప్రతి హామీని అమలు చేస్తూ విశ్వసనీయతకు నిదర్శనంగా నిలిచారని ఎంపీపీ మునునూరి వెంకటలక్ష్మి పేర్కొన్నారు. నరసన్నపాలెం గ్రామంలో శనివారం ఎంపీపీ వెంకటలక్ష్మి, కెగోకవరం గ్రామంలో కన్వీనర్ మందలపు నరసింహారావు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు వీరు గృహసారథులు, కన్వీనర్లు కలసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. గృహ యజమానుల అనుమతితో ఇంటికి సీఎం వైస్ జగన్ స్టిక్కర్‌ను అతికించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు యలమంచిలి సత్తిబాబు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందాలి

జంగారెడ్డిగూడెం : జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం రెండవ రోజు సందర్భంగా పట్టణంలోని 25వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు వార్డు తిరుగుతూ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఎటువంటి సమస్యలు ఉన్న నిర్భయంగా తెలియజేస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఐసీడీఎస్ రీజనల్ చైర్మన్ వందనపు సాయి బాల పద్మ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందరికీ లబ్ధి చేకూరాలని, వారంతా జగన్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంజి, కన్వీనర్ బత్తిన చిన్న, గెద్దాడ శ్రీనివాసరావు, ముప్పని రమణ, కంచుమర్తి సూర్యప్రకాష్, గుబ్బల వెంకటేశ్వరరావు, గెద్దాడ రాజు, షేక్ సుభాని, బల్ల నాని, పెసరగాడు త్రిమూర్తులు, గంగ, వార్డు కౌన్సిలర్ బోయిన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు స్థానిక 13 వ వార్డులోని 5 వ సచివాలయం పరిధిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి వీధిలో పార్టీ పట్టణ అధ్యక్షుడు, వార్డు కౌన్సిలర్ పీపీఎన్ చంద్రరావు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతున్నాయా లేదా అని స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

జంగారెడ్డిగూడెం : పట్టణంలోని 9వ వార్డు కారం మిల్లు రోడ్డు కస్టర్‌లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఐసీడీఎస్ రీజనల్ చైర్మన్ వందనపు సాయి బాల పద్మ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఈ నాలుగేళ్ల కాలంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి గురించి లబ్ధిదారులకు వివరించారు. అనంతరం స్టిక్కర్లను వారి అనుమతితో ఇంటి తలుపులకు అతికించారు. కార్యక్రమంలో వార్డు కన్వీనర్ బోను రాధిక, గృహసారథులు జోగి లక్ష్మి, తులసి, మునగాల పుష్ప, పొడిశెట్టి సుశీల, వలంటీర్లు సుజాత, భవాని, ప్రత్యూష, నాగజ్యోతి, మానస పాల్గొన్నారు.

ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్

కుక్కునూరు : జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం శనివారం కుక్కునూరులోని అన్ని పంచాయతీల పరిధిలో కొనసాగింది. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బట్టు వీరబాబు, రాయి సత్యనారాయణ, పెద్దిపల్లి రామయ్య, రాయల నాగేశ్వరరావు, ఎల్లంకి లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.


నిమ్మలగూడెంలో ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు


పాలచర్లలో కరపత్రాలతో లబ్ధిదారులు, పార్టీ శ్రేణులు

మళ్లీ వైఎస్ జగన్‌ను గెలిపించాలి

చింతలపూడి : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని చింతంపల్లి సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు అన్నారు. మండలంలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. శనివారం మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు కలిసి వెళ్లి నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు గత ప్రభుత్వానికి జగనన్న ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. చింతంపల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు శేఖర్ తదితరులు ఉన్నారు..

నగరంచాయతీ పరిధిలో ..

చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని కొప్పులవారి వీధిలో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం రెండో రోజూ కొనసాగింది. ప్రతి ఇంటికీ వెళ్లి వారి అభిప్రాయాలు సేకరించడంతో పాటు వారి అభీష్టం మేరకు సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు డోర్ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, వై.కుమారి, ప్రసాదరాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


చింతంపల్లిలో సర్పంచ్ తాండ్ర రామకృష్ణారావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అధర్మంపై సమరంలో విజయం సాధిస్తాం

కొయ్యలగూడెం : వచ్చే సార్వత్రిక ఎన్నికలలో జగనన్న సైన్యానికి తిరుగులేదని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. కొయ్యలగూడెం జామియా మసీదు ఆవరణలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల సమ్మేళన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి శుక్రవారం రాత్రి హాజరయ్యారు. రాష్ట్రంలో దాదాపు 70 లక్షల మంది సేన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సొంతమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు కోటగా నిలబడితే ఆ కోటను రక్షించుకునే స్థానాలలో సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు ముందు వరుసలో ఉన్నారని వారికి వెన్నుదన్నుగా జగన్‌మోహన్‌రెడ్డి ముందు నిలబడి ఉన్నారని పేర్కొన్నారు. అధర్మంపై అంతిమ సమరంలో మనం విజయం సాధిస్తామని పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సచివాలయాల కోఆర్డినేటర్ నూకల రామును ఎమ్మెల్యే ఈ సందర్భంగా సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు, మసీదు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.


రామును సత్కరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దని వినతి

కొయ్యలగూడెం : మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దు అంటూ కొయ్యలగూడెం దళితవాడ ప్రజలు కోరుతున్నారు. జాతీయ ప్రధాన రహదారికి అనుకుని బస్టాండ్ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాల్సిందిగా జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మికి అదేవిధంగా పీఏసీఎస్ అధ్యక్షుడు మంతెన సోమరాజుకు మహిళలు శనివారం వినతిపత్రం సమర్పించారు. మద్యం దుకాణం ఏర్పాటు చేయాలని చూస్తున్న ప్రదేశంలో రెండు మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలు, హాస్పటల్, ప్రభుత్వ విద్యా సంస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. మద్యం దుకాణం ఏర్పాటు వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు తమ ప్రాంతం సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.జ్యోతి, బి వరలక్ష్మి, ఎం.బంగారు బాబు, ఎం.జయలక్ష్మి, ఎం.పుష్పలీల, కె.ఉమా, బి.దుర్గయ్య, జె జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం సమర్పిస్తున్న కొయ్యలగూడెం దళితవాడ మహిళలు

వృద్ధాశ్రమం ప్రారంభం

కొయ్యలగూడెం : ఎర్రంపేట పంచాయతీ తిమ్మన కుంట గ్రామంలో జీసస్ హెల్ప్ వృద్ధుల ఆశ్రమాన్ని శనివారం ప్రారంభించారు. పాస్టర్ కె.రాజశేఖర్, సీహెచ్ ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృద్ధుల ఆశ్రమంలో ప్రారంభ కార్యక్రమాలను అసోసియేషన్ సభ్యులు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా తమ వృద్ధాశ్రమం సేవలు అందిస్తుందని ఈ అవకాశాన్ని వృద్ధులు అందిపుచ్చుకునేలా స్వచ్ఛంద సంస్థల సభ్యులు కృషి చేయాలని కోరారు. ఇప్పటికే 15 మంది వృద్ధులు ఆశ్రమంలో గడుపుతున్నారని పూర్తి వివరాలకు 79939 19528 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు

కొయ్యలగూడెం : పేదలకు మరింత మెరుగైన వైద్యం అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించిందని బయ్యన్నగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జ్యోష్ణ దేవి పేర్కొన్నారు. గంగవరం గ్రామంలో శనివారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనాన్ని వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలోని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు తరచూ హాస్పిటల్స్‌కి వచ్చే శ్రమ తగ్గుతుందని నేరుగా వైద్య సిబ్బంది ఇంటింటికీ వచ్చి వైద్యం అందిస్తారన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్‌వాడీలకు, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఫ్యామిలీ డాక్టర్ ద్వారా వైద్యసేవలు అందుతాయన్నారు. పార్టీ నాయకులు కంచర్ల సత్యనారాయణ, ఎంపీటీసీ కొండేపాటి చింతయ్య, సచివాలయ కన్వీనర్ కుర్రు నాగబాబు తదితరులు పాల్గొన్నారు.


గంగవరంలో ఫ్యామిలీ డాక్టర్ వాహనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

వేంకటేశునికి ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం : స్థానిక గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవ, ఆరాధన, తోమాలసేవ, తీర్థప్రసాదగోష్టి, అనంతరం స్వామివారు భక్తులకు సర్వదర్శనమిచ్చారు,. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శృంగవృక్షం నుంచి కాలినడకన వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించి ముడుపులు, మొక్కుబడులు చెల్లించారు. వారికి ఆలయ అధికారులు మానికల రాంబాబు ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద వితరణ చేశారు. దాతలు పొల్నాటి సత్యనారాయణ అమ్మోరమ్మ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కంది బాలకృష్ణారెడ్డి, రెడ్డిరంగప్రసాద్, వాసవిసాయి నగేష్, పాల్గొన్నారు.



మండలాన్ని యూనిట్‌గా తీసుకుని నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

కుక్కునూరు : పోలవరం ప్రాజెక్ట్‌తో ముంపునకు గురవుతున్న కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను యూనిట్‌గా తీసుకోని ఒకేసారి స్ట్రక్చర్, కుటుంబ ప్యాకేజీని అందజేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపందా జంగారెడ్డిగూడెం డివిజన్ నాయకుడు షేక్ గౌస్ పేర్కొన్నారు. శనివారం సీపీఐ ఎంఎల్ ప్రజాపందా మండల కమిటీ సమావేశం మచ్చా లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. గౌస్ మాట్లాడుతూ, 2022వ సంవత్సరంలో గోదావరికి వచ్చిన వరదల కారణంగా నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ10 వేల పరిహారం ఇంతవరకు అందలేదన్నారు. గోదావరి వరద భయంతో వేలేరుపాడుకు చెందిన నిర్వాసితులు పరిహారం తీసుకోకుండానే తాడువాయిలోని పునరావాస కాలనీలకు వెళ్లారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రాజెక్ట్ నిర్మాణంపై ఉన్న శ్రద్ధ నిర్వాసితులకు పరిహారం అందించడంపై లేదన్నారు. ఇప్పటికైనా నిర్వాసితులందరికి మండలాన్ని యూనిట్‌గా తీసుకోని పరిహారం అందించిన తరువాతే ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు మడకం మల్లేష్, కంగాల కల్లయ్య, కొండా శ్రీను, సరియం శ్రీను, మడివి ఆదయ్య, ఎస్కే మున్ని, మచ్చా ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

జంగారెడ్డిగూడెం : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. టి.వీర్రాజు అనే వ్యక్తి మోటార్ సైకిల్‌పై బుట్టాయగూడెం వైపు నుంచి జంగారెడ్డిగూడెం వస్తుండగా ట్రాక్టర్ ఢీకొంది. ఈ ఘటనలో వీర్రాజుకు కాలికి తీవ్ర గాయమైంది. స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద చికిత్స చేశారు.

పేకాట స్థావరంపై దాడి

టి.నర్సాపురం : మండలంలోని అప్పలరాజుగూడెం గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై కె.సతీష్ కుమార్ తెలిపారు. నిందితుల నుంచి రూ.8,900 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని, కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు.







గుండుగొలను వంతెన పునర్నిర్మాణానికి శ్రీకారం

దెందులూరు, భీమడోలు : గుండుగొలను వంతెన పునర్నిర్మాణానికి తొలి అడుగు పడింది. దెందులూరు, ఉంగుటూరు ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు కృషితో నేషనల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం జీఆర్ ఇన్‌ఫ్రా నిర్మాణ సంస్థ కూలిపోయిన వంతెన వద్ద లెవలింగ్ కొలతలు వేశారు. కాలువ కట్టిన తరువాత పూర్తి స్థాయిలో కొలతలు వేసి వంతెనను పునర్నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. త్వరలోనే మూడు మండలాల ప్రజలు ఎదురుచూస్తున్న వంతెన పునర్నిర్మాణ పనులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు తెలిపారు.